కూటికోసం కోటి వేషాలు, అదే మోసాలు

# జైలుపక్ష్యుదంతం

తురగా కృష్ణమోహనరావు

కాఫీ త్రాగుదామని మొన్న శివరాత్రినాడు నేను 'శాంతినివాస్' హొటల్‌కి వెళ్లేసరికి హొటల్ కలకల్లాడుతూనే వుంది. అది విశ్రాంతి భవనం కూడా కాబోలనుకుని జనం సాధారణంగా సాంబారూ, కాఫీ చప్పరిస్తూ, ప్రపంచ రాజకీయాలను గురించి పెదవులు విరుస్తూ, కూచొని విశ్రాంతి తీసుకుంటగాంటారు. అటువంటిది నేను కాఫీ పూర్తిచేసేసరికి జనం, హోటల్లో మధ్యాహ్నం వేసే చట్నీలాగా పూర్తిగా పల్చబడిపోయారు.

నేను హొటల్లో అడుగుపెట్టిన క్షణంలోనే, ఒక బట్టతలాయన తింటూన్న ఇడ్లీ విడిచిపెట్టి, పక్కనున్న గొడుగు ముహానికి అడ్డం పెట్టుకుని, రూపాయినోటు కేషియరు టేబిల్‌మీద పడేసి, చిల్లరకూడా అడక్కుండానే బయటికి పారిపోయాడు. బట్టతలమాత్రం కనపడింది రెపరెపలాడుతూ. మరో గిరజాలాయన, పుస్తకం మొహానికి అడ్డంపెట్టుకుని, తాగుతున్న సాంబారుప్లేటు కేషియర్‌కి అప్పగించి తుర్రుమన్నాడు. నేను కూచొగానే చుట్టుప్రక్కల కుర్చీలు తాపీగా ఖాళీ ఐపోయాయ్. వాష్‌బేసిన్‌లో చేతులు కడుక్కుందామని వెళ్లినవాళ్లు తిరిగి రాలేదు. నాకు కారణం తెలియలేదు. సెర్వర్ని కారణం అడుగుదామనుకున్నాను: బిల్లివ్వడానికికూడా కిచెన్‌లోంచి తిరిగి రాలేదు. కేషియర్‌వైపు చూశాను. ప్రశ్నార్థకంగా: కేషియర్ కళ్లెర్రచేసి చూశాడు నావైపు.

మర్నాడు ఉదయం హోటలు ప్రొప్రయిటరూ, కేషియరూ, రకరకాల తినుబండారాలు పట్టుకు మా యింటికి వచ్చారు. తినుబండారాలను చూసేసరికి నోరూరింది కానీ, వాటికి డబ్బు ఇచ్చుకోవాలన్న ఆలోచన తగిలేసరికి గుండె ఆగిపోయినంత పనయింది. ''ఇవన్నీ దేనికి?'' అన్నాను కోపాన్ని అభినయిస్తూ. 'హీహీ' అన్నాడు ప్రొప్రయిటరు. కేషియర్‌కూడా డిటోగా నవ్వాడు. 'ఉంచండి' అన్నారు యిద్దరూ. 'ఉంచను' అన్నాను. 'మీ క్కావలసిన టిఫెను కాకిచేత కబురంపినా ఇంటికే పంపించేస్తాం. ఈవేళ్నించి' అన్నాడు ప్రొప్రయిటరు. 'కాకెందుకు ? కాళ్లు లేవా నాకు ? నేనే వస్తాను'' అన్నాను. ''వద్దండి' అన్నాడు కేషియర్ సిగ్గుపడుతూ. నేను కళ్లురిమి చూచేలోగానే 'మీకు నెల కెంత ఇమ్మన్నారు చెప్పండి' అన్నాడు ప్రొ'రు. 'దేనికి?' అన్నాను. 'మీరు హొటలుకు రాకుండా ఉండడానికి' అన్నాడు కేరు. 'హె,హె,హె' అన్నాడు మరేమనటం చేతకాక ప్రొ'రు.

''కూటికోసం కోటి వేషాలు', అదే మోసాలు' అని రాసే వ్యాసాల్లో నేను స్వయంగా ఎరుగున్న వాళ్లనిజం మోసాల్ని గురించి రాస్తున్నానుట. అందువల్ల నన్ను ఎరుగుండటం ముఖ్యంగా నాచే 'ఎరుగుండబడ్డం' చాలా ప్రమాదకరంగా ఉందట. అందువల్ల నేను హోటల్‌కి వెడితే, తాముఠావని చెప్పేశారుట జనం. 'ఇవి చేతులుకావు కాళ్లు, బాబ్బాబు, నానోటిదగ్గర తిండి పడగొట్టకండి' అన్నాడు శాంతినివాసుడు.

''పోనీ: నేను ఎరుగని మనుష్యులు చెయ్యని మోసాలను గురించి అబద్దాలు రాయమన్నావా ? అబద్ధమే నేను చెబుతానని అంటాననుకో: వాగ్దానం యిస్తాననుకో. అలా నేను అంటున్నప్పుడు అబద్ధం చెప్పటం లేదని గేరంటీ ఏమిటి ?' అన్నాను. నేను ఒక మైసూరుపాక్ చిదిపి నోట్లో పడేసుకుంటూ.

''ఈల'కంల' గేరంటీ ఏమీ లేదండీ ! చూడండి గుండె ఆగి ఎంతమంది చచ్చిపోతున్నారో క్రిందటినెల్లో నా ఖాతా దార్లు ముగ్గురు గుండె ఆగి చచ్చిపోయారండీ ! నాకు ప్రాణం పోయినంత పనయిందండి. మెడికల్‌సర్టిఫికేటు లేకుండా ఎవరికైనా అరువు పెట్టడం భయంగా ఉందండీ' అన్నాడు శాంతి నివాసుడు.

''నీ టిఫిన్ తిన్నతరువాత గుండె ఆగిపోయిందా వాళ్లకి ? చూడ్డంతోటే ఆగిపోయిందా ?' అన్నాను నేను. ''ఏమిటండీ బాబూ! అల్లా అంటారు వెన్నకాచిన నేతో చేసిన సరుకు కదండీ వెన్నకాచిన నెయ్యి కాదని రుజువుచేస్తే వెయి రూపాయిల బహుమానమండీ ! కావలిస్తే, శానిటరీ ఇనస్పెక్టరుగారి నడగండి' అన్నాడు అతను. 'శానిటరీ ఇనస్పెక్టరు బాగా తింటాడా?' అన్నాను నేను. 'ఓ ! రెండుచేతులా' అన్నాడతను. అని, 'కూటికోసం కోటిమోసాలు బాబూ !' అన్నాడు.


అదే నేనూ అనేది. మోసంచేసే ప్రతివాడూ అదే అంటాడు. నేను ఎరుగున్న నారాయణొక డున్నాడు. ఇప్పుడు జెయిల్లో ఉన్నాడు. నేడో, రేపో బయటికి వస్తాడు. బయటికి వచ్చినా, మొహమాటనస్తాడు. బయట ఉండలేడు, మళ్లీ జైలుకి పోతాడు. పద్దెనిమిది సంవత్సరాలక్రితం మొదట జెయిలు రుచిచూచాడు. అప్పట్నుంచీ, జెయిలు బయటకు వచ్చినప్పుడల్లా, వూపిరాడనట్టుంటుంది నారాయణకి.ఏదో నేరంచేసే జెయిలుకి పోతుంటాడు. 1943 తరువాత ఏ కొద్ది నెలలో బయట ఉన్నాడు.

నారాయణ తెలుగువాడే అసలు. కాని, అతను అరవం మాటాడుతుండగా విన్న అరవ్వాళ్లు అరవ్వాడే అనుకుంటారు. అలాగే కన్నడం విన్న కన్నడంవాళ్లు, మళయాళం మాట్లాడ్డం విన్న మలయాళీలు, హిందీ, ఇంగ్లీషూ ధారాళంగా మాటాడగలడు. పోలీసులు పట్టుకోగానే నేరం ఒప్పేసుకోవడం, రెండు ఆకులు ఎక్కువ చదివి చెయ్యని నేరాలను కూడా ఒప్పుకుని పోలీసువాళ్లని సంతోషపెట్టడం, మేజస్ట్రేటు కోర్టులో పోలీసులు కొట్టేరు కాబట్టి చెయ్యని నేరాలు కూడా చేసినట్లు ఒప్పుకున్నానని చెప్పటం అతనికి అలవాటు. తను చేసిన నేరం విషయంలో మాత్రం సందేహం లేకుండా ఒప్పుకునేవాడు మేజస్ట్రేటు ముందు. ఆ నేరానికి మేజస్ట్రేటు శిక్షవిధించిన తర్వాత, 'కోర్టువారు కళ్లెర్రచేసి, చూస్తే, హడలిపోయి నేరం ఒప్పేసుకున్నానుకాని, అసలు నే నేపాపం ఎరుగను.' అని అప్పీలు చేసుకునేవాడు. ఇలా పోలీసువాళ్లకి లాయర్లని, న్యాయాధికారుల్ని ముప్పతిప్పలాపెట్టి, మూడు చెరువులనీళ్లు, తాగించి, తనలో తను నవ్వుకుంటూ, బైటికి పోయేవాడు నారాయణ.

తోటకూరనాడే వాళ్లమ్మ బుద్ధిచెప్పివుంటే నారాయణ అలా జైలు పక్షిఅయిపోయేవాడు కాదు. పొరుగింటి పుల్లకూర రుచిఅన్నట్లు పక్కదొడ్డిలోతోటకూరతెచ్చి నారాయణ యిచ్చినప్పుడల్లా, వాళ్లమ్మ కమ్మగా కూర వండిపెట్టేది. నారాయణకి అలవాటైపోయింది దొంగతనం. దాంతోపాటు మోసాలు, వేషాలూ !

1943 లో ఆంధ్రదేశంలోనే ఒకవూర్లో ఒక హోటల్లో మకాం పెట్టాడు నారాయణ. హోటలువాడి పద్దులోవ్రాసి పొద్దున్నే కసితీరా టిఫెన్‌తిని డబ్బుయివ్వకుండా హోటల్ కాళీచేసి పోవడం ఎలా అని ఆలోచిస్తూ నిలబడ్డాడు వరండాలో ఒకరోజున అతను. మనీఆర్డర్లు పట్టుకుని పోస్టుమాన్ వచ్చాడు. ''నారాయణగారి రూం ఏదండీ ?'' అన్నాడు. 'ఏ నారాయణ ?' అన్నాడు నారాయణ. 'ఎస్. నారాయణ' అన్నాడు పోస్టుమాన్. ''నేనే ఆ నారాయణ్ణి' అన్నాడు కష్టంగా నారాయణ. మనీ ఆర్డరు ఫారముమీద దస్తకతుపెట్టి, ఒక రూపాయిపోస్టుమేన్ చేతిలోపెట్టి 119 రూపాయిలు జేబులో దోపి 'అమ్మయ్యా ఈ వెధవ మనీఆర్డరుకోసంమూడు రోజుల్నుంచీ చూస్తున్నాను. ఇంకా ఓటి 250 రూపాయిల్ని తగలడాలి. అదెప్పుడేడుస్తుందో ? అన్నాడు, పోస్టుమాన్ కళ్లల్లో అనుమానం చేతిలో రూపాయి పడగానే జరూరుగా అదృశ్యమయింది. '120 రూపాయిలకి రూపాయైతే, 250 రూపాయలకి అధమం రెండున్నర' అంటూ కలలుకంటూ మెట్లుదిగి వెళ్ళిపోయాడు అతను. అంతకుముందు ఇంటిదగ్గరనుంచి ఎస్. ఓ.



నంజన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.

రావాలన్న నారాయణ మాటలు పోలీసువాళ్ళ నమ్మలేదు. కాకినాడవెళ్ళిన డబ్బు చేతిలో పెట్టంతో అతని మనసు చల్లబడింది. పాపాను సర్కారుది మొదట తోలిన పై కెక్కు గాదు, నారాయణా. అలా ఎస్. నారాయణ వచ్చి తనకు రావలసిన డబ్బుకి సంగోదు చేసేవరకూ అందరూ సుఖంగా వి(శ్రమించారు. వెళ్ళాక్కు తరువాత లియ్యారులో పెద్దహోటళ్ళో పోలీసులు కేసులు తగిలించారు నారాయణ చేతుల్కి.

కేసులు తగులుకునే ముందే, నారాయణ చేతులు అక్కడా, ఇక్కడా నాలుగు డబ్బులు సంపాదించాయ్. నారాయణ జైలుకి వెళ్ళినా, అవి బయటే ఉండిపోయాయ్. జైల్లో నారాయణ ఉండగానే, పంచాంగాలు ఒకటి రెండు పనికిరానివై పోయాయ్. సంకెళ్ళు గ్రాడిపోగానే, నారాయణకి ఏం మోనం చెయ్యకుండా గ్రారికే ఉండిపోడం విసుగనిపించింది.

టికెట్టు కొనుక్కునే రైలెక్కి, నారాయణ దక్షిణదేశయాత్రకి బయలుదేరాడు. రైల్లో అతనికి ఒక మద్రాసు లాయరుగారి కొడుకుతో పరిచయం ఐంది. పేరూ, వూరూ తెలుసుకున్నాడు. అతడు రామేశ్వరం యాత్రకి వెడుతున్నాడని తెలుసుకున్నాడు. మధ్యలో ఒక స్టేషన్‌లో దిగిపోయాడు నారాయణ, దిగి, నేరుగా స్టేషన్‌మాస్టరు దగ్గరకు వెళ్ళాడు, వెడుతూ, ఏడుపు మొహం పెట్టుకున్నాడు.

స్టేషన్ మాస్టరును చూడగానే బారుమన్నాడు నారాయణ—అరవంలో. తను మద్రాసులో ఫలానా లాయరుగారి కొడుకునన్నాడు. రామేశ్వరం యాత్రకి బయలుదేరానన్నాడు. దేముణ్ణి చూడబోతే, పాపం ఎదురైందన్నాడు: రైల్లో తన జేబు కొట్టేసి ఎవరో ఐదువందలు కొట్టేశారన్నాడు. మళ్ళీ బారుమన్నాడు—అరవంలో. స్టేషన్ మాస్టర్‌కి ఇతడు టికెట్ లేని ప్రయాణీకుడో, దొంగతనం వంక పెట్టుకొని బిచ్చమెత్తుకుంటున్నాడో తెలియలేదు. 'అయ్యయ్యో! ఆడాడా! నేనేం చేతునప్పా?' అన్నాడు.

ఆ ప్రశ్నకి సమాధానం నారాయణకి తెలుసు. అదృష్టవశాత్తు, టికెట్టు పోలేదన్నాడు. పది రూపాయలు కూడా ఎలాగో మిగిలాయన్నాడు. వాళ్ళ నాన్నకి టెలిగ్రాం కొట్టి, డబ్బు తెప్పించుకుంటానన్నాడు. 'గ్రారు కొత్త. కనక మీ ఎడ్రసుకి తెప్పించుకుంటాను. ఈవూళ్ళో నేనెవర్నీ ఎరగను. మీరు అనుమతి ఇవ్వాలి' అని మళ్ళీ బారుమన్నాడు—అరవంలో. స్టేషన్ మాష్టర్ల గుండెలు అసలే బలహీనంగా ఉంటాయ్—రైలు కూతలు విని, విని. స్టేషన్ మాస్టరు గుండె కరిగి నీరైంది—ముఖ్యంగా తన జేబులోంచి ఏమీ ఖర్చుపెట్టక్కర్లేదని తెలిసింది కనక. 'సరే' అన్నాడు. 'ఈవూళ్ళో మంచి హోటల్ ఏదైనా తెలుసా? నేను అసలే సుకుమారంగా పెరిగాను' అన్నాడు నారాయణపిళ్లె. 'పోనీ—మా ఇంట్లో ఉండండి' అన్నాడు. స్టే.మా. మొహమాట

పడుతూ. 'వద్దులెండి' అన్నాడు నిర్మొహ మాటంగానే నా.పి. వీళ్ళతో మరీ దగ్గర పరి చ[illegible]లైతే కష్టం.

'నావ్వా! డబ్బు లాన్స్! సెండు టూ హండ్రెడ్! కేరాఫ్ స్టేషన్‌మాస్టర్—' అని టెలిగ్రాం ఇచ్చాడు నారాయణ. మర్నాటికి నాలుగు వందలు వచ్చింది. స్టేషన్ మాస్టర్ సాక్షి సంతకం పెట్టాడు. నారాయణ థేంక్సు చెప్పి మాయమయ్యాడు.

నారాయణ చేతులకి ఈ మాటు బేడీలు తగు ల్కొనేసరికి నాలుగు నెలలు పట్టింది సేలంలో. నారాయణ జైలుకి వెళ్లాడు. ఈలోగా నారా యణ ఆర్జించిన సొమ్ము బయటే ఉండి పోయింది. పంచాంగాలు ఈమాటు రెండు మూడు పనికిమాలినవయ్యాయి.అతను జెయిలు నుంచి వచ్చేసరికి. వచ్చి, వరంగల్లులో స్థిర పడ్డాడు నారాయణ.

వరంగల్‌లో రకరకాల వ్యాపారం చేసే, వర్తకు డొకడు స్థిరపడ్డాడు. అతని పేరు నారాయణ కాదు కాని కొత్తపేరుతో ఒక సికిందరాబాదు బేంకులో ఎక్కౌంటు తెరిచాడు. సోమవారం తెచ్చి రెండువందలు బేంకులో వేశాడు. మంగళ వారం మరో ఎనిమిది వందలు వేశాడు. బుధ వారం తొమ్మిదివందలు తీసేశాడు. గురువారం వెయ్యిరూపాయలు వేశాడు. శుక్రవారం ఐదు వందలు తీసేశాడు. రెండు మూడు వారాలు తిరిగేసరికి ఒక పద్ధతి స్థిరపడింది. సోమవారం ఒకటి రెండు వేలు వెయ్యడం, శుక్రవారం ఐదు రూపాయలు అట్టేపెట్టి మిగతాది తీసెయ్యడం. బేంకు మానేజరుకి 'మాజీ నారాయణ' లో నమ్మకం ఏర్పడింది. ఈ 'మాజీ—నారాయణ'కి మరో పేరుతో బేంకులో మరో ఎక్కౌంటు ఉందని, అక్కడ అతను శుక్రవారం ఒకటి రెండు వేలు వేసి, సోమవారం తీసేస్తున్నాడని, పాపం, ఈ బేంకు మేనేజరుకి తెలియదు. ఆ బేంకు మేనేజర్‌కి ఈవిషయం తెలియదు.

ఒక నెలాపదిహేను రోజులు గడిచిన తర్వాత వరంగల్ నుంచి బెంగుళూరులో ఒక వర్తకుడి పేర 'మాజీ నారాయణ' కొంత సామాను పంపిం చాడు. మరో వర్తకుడి పేర మదరాసుకి మరి కొంత సామాను పంపించాడు. సరుకులు విలు వైనవిట. రెండు మూడువేలు బెంగుళూరు నుంచి, రెండు మూడువేలు మదరాసు నుంచి రావాలి. సామాన్లు తూకం వేయించి 'ఆర్ ఆర్లు' తీసుకున్నాడు. ఆ 'ఆర్.ఆర్లు' తీసుకొని, సికిందరాబాదు బేంకులు డబ్బిచ్చాయి. డబ్బు తీసుకొని, 'మాజీ — నారాయణ' మాయ మయ్యాడు. ఎన్ని నెలలకీ బెంగుళూరు, మద రాసు వర్తకులు డబ్బుకోసం రాలేక పోయేసరికి, బేంకువాళ్ళు 'మాజీ—నారాయణ'కి కబు రంపారు. అతనూ లేడు. బెంగుళూరు లోను, మదరాసు లోను పోలీసువాళ్ళ అనుమతితో సామాను బయటికి తీశారు. పేకేజి పెట్టెల నిండా దట్టంగా, కూరిన గ్రాక ఉంది, బస్తాల నిండా తుక్కూ, దూగరా ఉంది.

నారాయణ చేతులకి ఈమారు బేడీలు పడే సరికి, అతను మంగుళూరులో ఉన్నాడు. ఈ లోగా అతను సంపాదించిన డబ్బు బయటే ఉండుండాలి. అతను జెయిల్లోనే ఉన్నాడు. ఈలోగా ఐదారు సంవత్సరాల పంచాంగాలు పనికి మాలినవై పోతున్నాయ్.

నారాయణ ఉదంతం చెప్పడం పూర్తి చేసే సరికి, శాంతినివాసుడు నిట్టూర్పు విడిచాడు.

నేను అన్నాను:

"ఇప్పుడు చెప్పు, మిస్టర్ శాంతినివాస్! నారా యణ కథ అబద్ధం అంటావా? చెప్పు. మన చుట్టూ తిరిగే వాళ్ళలోనే నారాయణ లాంటి వాళ్ళను ఎంతమందినో చూపిస్తాను. ఆ కథ నిజంగా జరిగిందేనంటావా? అను. ఈ నారా యణ ఎవరో ఎక్కడుంటాడో చెప్పు. వింటాను. నారాయణోదంతం విని తమను గురించే రాశా మని అనుకునేవాళ్ళు చాలమంది ఉంటారు. వాళ్ళు అనుకున్నంత మాత్రాన నిజం ఔతుందా? వాళ్ళు కాదనుకుంటే, కాకుండా పోతుందా? నువ్వన్నట్టు ఈ లోకంలో దేనికీ గేరంటీ లేదు.

"ఇప్పుడు చెప్పు. 'కూటికోసం కోటి వేషాలు, అదే, మోసాలు' అన్న దాలో నారాయణో, దంతం చేర్చమంటావా?"

"మరి రోజూ వచ్చి నీహోటల్లో టిఫిన్ తిన మంటావా? డబ్బులిచ్చి!" అన్నాను నేను.

"డబ్బుకేమిటి, బాబూ,వెధవ డబ్బు. గౌరవం ఉండాలి. మర్యాద ఉండాలి. మీరాక్కావలసిన దంతా—కాకి చేత కబురంపినా పంపిస్తాగా! ఇవి చేతులు కావు కాళ్ళు. నా పొట్టకొట్టకండి" అన్నాడు అతను.

నేనూ చేసేది లేక, స్మైమూర్‌పాక్ ముక్క ఒకటి చిదిపి నోట్లో వేసుకున్నాను.

★



మీ అందానికి
గ్లోరియా అనే సౌందర్యపోషక ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ ముఖానికి, చక్కని లేతదనాన్ని కాంతిని తెచ్చును. మొటిమలు, మచ్చలు, ముడుతలు ఎందుకువచ్చినసరే పూర్తిగా పోగొట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీ అందాన్ని రోజు రోజుకి ఎక్కువ చేయును. మొదటి పూతలోనే కొంత అందము వచ్చును. వాడిచూస్తే విడువరు [illegible]
జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, ఆంధ్ర

మీరు చదవాలి
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:-...... రూ. 3-50
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు...... రూ. 3-50
సంతానము:- గర్భనిరోధానికి 60 సరళ సులభ మార్గాలు...... రూ. 3-50
పోష్టు ఖర్చులు చితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి. పి పోష్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

పిగ్మీ
(దినసరి పొదుపు)
మీ గడపవద్దకే బ్యాంకింగు కల్పించును.

| | | |
|---|---|---|
| రోజుకు 25 న. పై. | 7 సం:లలో | రు. 700 |

మా 140 బ్రాంచీలలో దేనిలోనైనా అడగండి.

సిండికేట్ బ్యాంకు
కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్
హెడ్డాఫీసు: ముకుందనివాస్, ఉడిపి. స్థాపితము: 1925